

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 16 మార్చి, 2025 | 8 పేజీలు

మద్దిలేటి పై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలి

ఎస్పీకి విన్నవించినసిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి. ఈశ్వరయ్య

విశాలాంధ్ర-కడప రూరల్ : సిపిఐ నగర సహాయ కార్యదర్శి ఉద్దె మద్దిలేటి మరియు వారి తమ్ముడు మల్లికార్జున పై గంజాయి మత్తులో మారణాయుదాలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన కిషోర్ ప్రకాష్ తదితర గంజాయి మూకలపై హత్యాయత్నం, గంజాయి కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

2

రైతు, టిడిపి కార్యకర్త దారుణ హత్య

వేటకొడవలితో నరికిన ప్రత్యర్థి -నిందితుడు వైసీపి కార్యకర్త
పోలీసులు వైసీపీకి కొమ్ము కాస్తున్నారని బాధితుల ఆరోపణ

విశాలాంధ్ర-మదనపల్లె:- రైతు, తెలుగుదేశం పార్టీ కార్యకర్త దారుణ హత్యకు గురయ్యాడు. వైసీపీకి చెందిన కొందరు తమపై కక్ష పెంచుకొని హత్య చేశారని మృతుడి కుటుంబ సభ్యులు ఆరోపించారు. టిడిపి సానుభూతి పరులమని తమపై క్రమంగా వైసీపీ కార్యకర్తలు దాడులు చేస్తున్నా పోలీసులు మాత్రం తాము ఇచ్చిన ఫిర్యాదులను పట్టించుకోకపోవడం వల్లే ఇంత దారుణం జరిగిందని ఆరోపించారు. మృతుడి భార్య ఉమాదేవి, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. పుంగనూరు మండలం, చంద్రమాకుల పల్లె, పంచాయతీ కృష్ణాపురం కు చెందిన కాగితి రామకృష్ణ రైతు, టిడిపి కార్యకర్త, ఇదే ప్రాంతానికి చెందిన వెంకట్రమణ వైసీపి కార్యకర్త, ఇతని భార్య వైసీపి ప్రభుత్వం లో వాలంటీర్ గా ఉండేది. కొంతకాలంగా రెండు కుటుంబాల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గత సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధించడంతో రామకృష్ణ, అతని కుమారులు సురేష్, శివశంకర్, కుటుంబ సభ్యులు, బంధువులు కలిసి గ్రామంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటుండగా వైసీపీ కార్యకర్తలు త్రిలోక్, వెంకటరమణ మరి

2

విద్యార్థి దశ నుంచి శుభ్రతను అలవాటు చేసుకోవాలి

- జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ చంద్ - కలెక్టర్ శ్రీధర్

విశాలాంధ్ర-రాయచోటి: విద్యార్థి దశ నుంచి శుభ్రతను అలవాటు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికారి వినయ్ చంద్, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నమయ్య జిల్లాకు నియమించిన జిల్లా ప్రత్యేక అధికారి వాడరేవు వినయ్ చంద్, శనివారం ఉదయం అన్నమయ్య జిల్లాలో చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వీరభద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా డైట్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థి దశ నుండే విద్యార్థులు పరిశుభ్రతను అలవాటుగా చేసుకోవాలని స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆర్టీసీ బస్సు కూడలి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ప్రారంభించిన ఈ వినూత్నమైన కార్యక్రమం అన్ని ప్రాంతాల్లోనూ ప్రతి మాసం మూడవ శనివారం ఘనంగా జరుపుకుంటున్నామని, ప్రతి ఒక్కరి బాధ్యత అని స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ ప్రజలందరిచే చేయించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మున్సిపల్ కమిషనర్

'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో ఎస్పీ

విశాలాంధ్ర-కడప క్రైం : ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం సామాజిక బాధ్యత అని, పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉంటూ దైనందిన విధులను మరింత సమర్థవంతంగా నిర్వర్తించవచ్చని జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ గారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద ఉన్న స్టేడియం పరిసరాలను జిల్లా ఎస్.పి గారు పాల్గొని పారలు, గునపం చేతబట్టి స్వయంగా శుభ్రపరిచారు. అనంతరం మొక్కను నాటారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి గారు మాట్లాడుతూ పోలీసులు క్రమశిక్షణతో ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా అందరికి స్ఫూర్తి కలిగిస్తుందని, సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య ఏ.ఆర్ డి.ఎస్.పి కె.శ్రీనివాసరావు ఆర్.ఐ లు ఆనంద్, టైటస్, శివరాముడు, శ్రీశైల రెడ్డి, వీరేష్ ఆర్.ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయండి: మంత్రి, కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం రాయచోటి పట్టణంలోని వీరభద్ర స్వామి గుడి సమీపంలోని కూరగాయల మార్కెట్ నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా ప్రత్యేక అధికారి వాడరేవు వినయ్ చంద్, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ లతో కలిసి మూడవ శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో అన్నమయ్య జిల్లాను రాష్ట్రంలోనే ముందంజలో ఉంచడంతోపాటు ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ప్రతినెల మూడవ శనివారం జరిగే స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరూ పాల్గొని రాయచోటి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అన్నమయ్య జిల్లాలో ప్లాస్టిక్ ను పూర్తిగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై అన్నమయ్య జిల్లాను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలన్నారు. కాలుష్య కారకాలైన ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించి అన్నమయ్య జిల్లాకు ప్లాస్టిక్ రహిత జిల్లాగా గుర్తింపు తీసుకురావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సీరియస్ గా తీసుకొని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

పాఠశాలల విలీన ప్రక్రియను వివాద రహితంగా చేపడతాం

విద్యాశాఖ అధికారుల సమావేశంలో ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి స్పష్టీకరణ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గ పరిధిలోని పాఠశాలల విలీన ప్రక్రియను వివాద రహితంగా చేపడుతామని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి స్పష్టీకరించారు. పులివెందుల పట్టణంలో శనివారం విద్యాశాఖ అధికారుల సమావేశంలో పాల్గొన్నా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూస్తామన్నారు. అలాగే తల్లిదండ్రుల అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. ఏ ఒక్క పాఠశాలను మూసివేయకుండా అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. అవసరమైతే ఈ విషయాన్ని విద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన వెల్లడించారు. సమావేశంలో గత ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ ప్రాథమిక విద్యా విధానం గందరగోళానికి గురైందని, గత ప్రభుత్వం తీసుకొచ్చిన

2

మద్దిలేటి పై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలి

(మొదటి పేజి తరువాయి) డిమాండ్ చేశారు. శనివారం జిల్లా ఎస్పీ చాంబర్లో ఎస్పీ అశోక్ కుమార్ కు సిపిఐ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ గత ఆదివారం రాత్రి సాక్షి ఆఫీస్ సర్కిల్ దగ్గర గల పాత ఇనుప సామాన్ల అంగడి వద్ద సిపిఐ నాయకుడు మద్దిలేటి, వారి తమ్ముడు మల్లికార్జున తదితరులపై గంజాయి సేవించిన క్రిమినల్, రౌడీషీట్ బ్యాక్ గ్రౌండ్ కలిగిన కిషోర్, ప్రకాష్ మరో 30 మంది రాళ్లతో, కట్టెలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన వీరందరినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వారికి అధికార పార్టీ నేతలు గతంలోనూ, ఇప్పుడు అండదండలందిస్తున్నారని విమర్శించారు. ఈ మధ్యకాలంలో గంజాయి పై జిల్లా పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తుస్తున్నార న్నారు.అసాంఘిక శక్తులుగా ఇంకా చాలా మంది ముఠాలుగా అధికార పార్టీ నేతల కబంధ హస్తాల్లో మెలుగుతూ తమ క్రిమినల్ చర్యలకు పాల్పడుతున్నారని వివరించారు. ఇలాంటి వారిపై పోలీసుల ఉక్కు పాదం మోపే పద్ధతిలో తగు కఠిన చర్యలు చేపట్టాలన్నారు. కిషోర్, ప్రకాష్ తదితరులపై గంజాయి, హత్యాయత్నం కేసులు నమోదు చేసి జైలుకు పంపాలన్నారు.ఎస్పీని కలిసిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, నగర కార్యదర్శి యన్ వెంకట శివ, జిల్లా సమితి సభ్యులు వెంకట్రామ్ తదితరులున్నారు.

రైతు, టిడిపి కార్యకర్త దారుణ హత్య

(మొదటి పేజి తరువాయి) కలిసి సంబరాలు చేసుకుంటున్న వారిపైకి కారుతో దూసుకెళ్లారు. ఈ ఘటనలో రామకృష్ణ భార్య ఉమాదేవి కాళ్లు విరిగాయి. ఆ సమయంలోను పోలీసులు కేసు నమోదు చేయలేదు. గత 20 రోజుల క్రితం రామకృష్ణ తమ పొలానికి టిప్పర్లతో మట్టి తోలుకొంటుండగా నా ఇంటి ముందు టిప్పర్లు తిరగకూడదని గొడవకు దిగిన వెంకట్రమణ ఘర్షణ పడి రామకృష్ణ అతని కుమారుడు సురేష్ పై దాడి చేసి కొట్టాడు. ఈ సమయంలో పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వాపోయారు. వైసీపీ నాయకులు తమపై దాడులకు తెగబడుతున్నారని, వేధిస్తున్నారని, దాడులు, దౌర్జన్యాలు చేస్తూ భయాందోళనలకు గురి చేస్తున్నారని వారి వల్ల తమకు ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని పోలీసులను పలుమార్లు ఆశ్రయించినా ఫలితం లేదని, పైగా దాడులకు పాల్పడుతున్న వైసిపీ నాయకులు, కార్యకర్తలకే పోలీసులు కొమ్ము కాయడంతోనే ఇంతటి దారుణం జరిగి కుటుంబ యజమాని దారణ హత్య కాబడ్డాడని కన్నీరు మున్నీరుగా విలపించారు. నిందితుడు వెంకట్రమణ ను వైసిపీ నాయకులు వేమారెడ్డి, రెడ్డెప్పరెడ్డి, గణపతి, మహేష్ తదితరులు రెచ్చగొట్టి, మేము ఉన్నాం చూసుకుంటాములేనని ధైర్యం నూరిపోయడం వల్లే వెంకటరమణ శనివారం ఉదయం దుకాణం వద్ద ఉన్న సురేష్ పై వేటకొడవలితో దాడి చేసి హత్య చేసేందుకు తెగబడ్డారన్నారు. ఈ హఠాత్పరిణామంతో షాక్ గురైన సురేష్ తప్పించుకునే ప్రయత్నంలో చేతిపై కొడవలి వేటు పడడంతో గాయం కాగా, రక్తస్రావంతోనే పరుగులు పెట్టాడన్నారు. పొలం పనుల్లో ఉన్న తండ్రి రామకృష్ణ కు విషయం తెలియడంతో దుక్కి దున్నుతున్న ట్రాక్టర్ తోనే పరుగున గ్రామంలోకి చేరుకున్నాడు. కుమారుడిపై వేటకొడవలితో తరుముతున్న వెంకట్రమణ ను అడ్డగించి ప్రతిఘటించగా వెంకట్రమణ అదే కొడవలితో రామకృష్ణపై తెగబడి పలుచోట్ల నరికడంతో రక్తపు మడుగులో కొట్టుమిట్టాడు. కొన ఊపిరితో ఉన్న రామకృష్ణ ను కుటుంబ సభ్యులు మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించే లోపు మృతి చెందాడు. పోలీసుల నిర్లక్ష్యం వల్లే ఇంత దారుణం జరిగిందని రాస్తోరోకో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంవల్లే ఇంత దారుణం జరిగిందని మృతుడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందు రోడ్డు పై బైఠాయించి, ధర్నా, రాస్తోరోకో చేశారు. వైసీపీ నాయకులు, నిందితులకు పోలీసులు కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. మదనపల్లె సీఐ లు ఎరిషావల్లి, కళా వెంకట్రమణ లు ఎంత చెప్పినా ఆందోళన విరమించలేదు. దీంతో పుంగనూరు టిడిపి ఇన్చార్జ్ చల్లాబాబు తాను అండగా ఉంటానని బాధితులకు చెప్పడంతో ఆందోళన విరమించారు.

విద్యార్థి దశ నుంచి శుభ్రతను అలవాటు చేసుకోవాలి

(మొదటి పేజి తరువాయి) వాసు, ఆలయ ఈఓ విశ్వనాథ్, మున్సిపల్ అధికారులు, జిల్లా అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పరిశుభ్రత కోసం పోలీసుల శ్రమదానం

స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా పోలీసులు పరిశుభ్రతా కార్యక్రమం నిర్వహించారు. దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం ప్రారంభించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. ఈ మేరకు అన్నమయ్య జిల్లా పోలీసులు, జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం ఆవరణంలో, పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ పోలీసు అధికారుల కార్యాలయాల్లో, పోలీసులు అందరూ కలసి వారి పరిధిలోని కార్యాలయాల ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, కార్యాలయ సిబ్బంది ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జిల్లాలో పకడ్బందీగా పదవ తరగతి పరీక్షలు

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లాలో పదో తరగతి పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. మార్చి 17 నుండి ఏప్రిల్ 1 వరకు ఎస్ఎస్ సి, ఓపెన్ స్కూల్ పరీక్షల సందర్భంగా ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు 10వ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాశాఖ, పోలీసు శాఖ, రెవెన్యూ శాఖల సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. ఎస్ఎస్ సి పరీక్షలకు విద్యార్థులు హాజరు కానున్నారన్నారు. దీనితో పాటు 121 పరీక్షా కేంద్రాలలో మొత్తం 22,355 మంది విద్యార్థులు హాజరు అవుతారని, ఉ.9.30 నుండి మ.12.45 వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకోవడానికి వీలుగా ఏపిఎస్ఆర్టిసి ద్వారా బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు, ఇన్విజిలేటర్లు ఎవరూ కూడా ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకూడదన్నారు. అన్ని పరీక్షా తేదీలలో ఫ్లయింగ్ స్క్వాడ్‌లలో సభ్యులుగా వ్యవహరించడానికి 11 మంది డిప్యూటీ తహశీల్దార్లను నియమించామని, ఇప్పటికే ఆరు మంది తహశీల్దార్లను కేటాయించామన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను ప్రకటించాలని సూచనలు జారీ చేశామన్నారు. పరీక్షా సమయంలో సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, విద్యుత్ శాఖ అధికారులు పరీక్షా సమయంలో విద్యార్థులు పరీక్షలకు బాగా సిద్ధం కావడానికి వీలుగా, పరీక్షా సమయంలో జిల్లాలో నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు డిహైడ్రేషన్ నివారణ కోసం ఓఆర్ఎస్ ప్యాకెట్లు సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, ఎఎస్పి వెంకటాద్రి, డిఆర్ఓ మధుసుధన్ రావ్, డిఈఓ సుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ వాసు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వివాద రహితంగా చేపడతాం

(మొదటి పేజి తరువాయి) జీవో 117 రద్దయినా, పాఠశాలల విలీనంపై స్థానిక అభ్యంత రాలు ఉన్నాయని అధికారులకు వివరించారు. మంత్రి నారా లోకేష్ సారధ్యంలో ప్రభుత్వ విద్యకు పూర్వ వైభవం వచ్చిందని ఆయన పేర్కొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి : సిపిఐ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామ కస్పాలోని ఉన్న తీవ్రమైన తాగునీటి సమస్యను పరిష్కరించాలని స్థానిక గ్రామ సచివాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో మహిళలు ఖాళీ బిందెలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్ధిగాళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ గత రెండు నెలలుగా పందిళ్లపల్లి కస్పాలోని దాదాపు 400 కుటుంబాల ప్రజలు నివసిస్తున్నారు. ఇందులో ప్రధానంగా మైనారిటీ కుటుంబాలు 100కు పైనే ఉన్నాయి. వీళ్ళందరూ కూడా ఉపవాస దీక్షలో ఉంటూ ఓక పక్క తీవ్రమైన త్రాగునీటితో ఇబ్బంది పడుతున్నారు. పంచాయతీ అధికారులు గాని స్థానిక సర్పంచి గాని ఎవరు పట్టించుకోని పరిస్థితి నెలకొంది. గత పాలకులు మాత్రం వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా అన్ని గ్రామాలకు తాగునీరు అందిస్తున్నామని గొప్పలు చెప్పారు తప్ప ఆచరణలో ఎక్కడ సాధ్యం కాలేదు అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తీవ్రమైన తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్న గ్రామాలపై మండల స్థాయి అధికారులు సదర్శించి పరిష్కార మార్గం చూపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

ప్లాస్టిక్ నిషేధించుదాం.... పర్యావరణాన్ని కాపాడుదాం...

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : ప్లాస్టిక్‌ను నిషేదిద్దాం... పర్యావరణాన్ని కాపాడదాం అని ఇన్చార్జ్ ఎంపిడివో ఉషారాణి పేర్కొన్నారు. స్వర్ణా-స్వచ్ఛాంధ్ర కార్య క్రమంలో భాగంగా శనివారం 16 గ్రామ పంచాతీయతీలలో పాటు లక్కిరెడ్డిపల్లె మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాల వలన ఎన్నో అనార్థాలు ఉన్నాయని ప్లాస్టిక్ కవర్లు వల్ల మానవాళికి ముప్ప ఉంటుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్లాస్టిక్ నిషేదించారని దుకాణ దారులు ప్లాస్టిక్ వాడితే జరిమాని విధిస్తామని ఆమె హెచ్చరించారు. గ్రామాలల్లో పారిశుద్యం మెరుగుపరచాలని స్వచ్ఛత గ్రామాలకు అనుగు ణంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో తాశి ల్దార్ శ్రీనివాసులు, ఎంఈఓ వెంకటసుబ్బయ్య, పంచాయతీ సెక్రటరీలు సుదర్శన్ రెడ్డి, రజనీష్ రెడ్డి, మద్దిరేవుల సర్పంచ్ చంద్రమ్మ, ఉపాధి ఏపి వో డిల్లీబాబు, మహిళా సంఘాలు, పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను

త్వరితగతిన పరిష్కరించాలి:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి:రెవెన్యూ సదస్సులలో అర్జీలు, పిజిఆర్ఎస్ ద్వారా వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశించారు. శనివారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని మిని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సబ్ కలెక్టర్లు, ఆర్డిఓలు, తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, విలేజ్ సర్వేయర్లతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చాలా మండలాలలో రెవెన్యూ సదస్సులు, పిజిఆర్ఎస్ ద్వారా వచ్చిన అర్జీలు పెండింగ్లో ఉన్నాయని వాటిని త్వరగా పరిష్కరించాలని, గ్రౌండ్ ట్రూ తింగ్ పనులు కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, సర్వే శాఖ ఏడి భరత్ కుమార్, సర్వే అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

- జిల్లా ప్రణాళికలను సిద్ధం చేయండి

అన్నమయ్య జిల్లా ఆర్థికాభివృద్ధికి అన్ని ప్రభుత్వ శాఖలు ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జిల్లా అధికారులను ఆదేశించారు.శనివారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రణాళికకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ లో భాగంగా రానున్న ఐదు సంవత్సరాలకు చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికలు డాక్యుమెంటరీ సిద్ధం చేసి సమర్పించాలన్నారు. జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసే విధంగా ఆయా శాఖలు ప్రణాళికలు రూపొందించుకుని లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పర్యావరణానికి ముప్పు

విశాలాంధ్ర - జమ్మలమడుగు : సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లో ప్రతి ఒక్కరూ వాడడం ఇక పై నుంచి మానుకోవాలని అప్పుడే పర్యావరణానికి జరిగే అనర్థాన్ని మనం అడ్డుకోవచ్చని జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రఫిక్ పాషా పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మన రాష్ట్రములో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల 3వ శనివారం స్థానిక ప్రాంతీయ వైద్యాశాల, నందు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కు నో చెప్పండి కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి నందు శానిటేషన్ మరియు సిబ్బంది అందరూ ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటడం మరియు ఆసుపత్రి ఆవరణంలో ప్లాస్టిక్ కవర్స్ లేకుండా చేసినట్లు తెలిపారు. అలాగే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ గురుంచి భయంకరమైన వాస్తవాలు, పర్యావరణముకు ముప్పు, వన్య ప్రాణులకు ఎలా హాని చేస్తాయని, ఆరోగ్య ప్రమాదాలు, ప్రత్యామ్నాయాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ యమ్. యల్ నారాయణ రెడ్డి, డా.సూర్య నారాయణ రెడ్డి, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ యమ్.వి క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్ల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై వివరించారు. బాధ్యత కలిగిన పౌరులుగా ఏమి చెయ్యాలి, సమాజ ము యొక్క బాధ్యత గురించి తెలిపారు. జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది అందరూ స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.

టెండరు నోటీసు

పంచాయతీ రాజ్ క్వాలిటీ అసురన్సు & క్వాలిటీ కంట్రోల్ సబ్ డివిజన్, మదనపల్లి ఆఫీసునకు ఏప్రిల్: **2025** నుండి మార్చి: **2026** వరకు బాడుగ వాహనము కావలెను. టెండరులో పాల్గొనదలచిన వారు ఈ క్రింద చిరునామాను సంప్రదించగలరు.

షెడ్యూల్ అప్లికేషన్ తీసుకొను తేదీ :17-03-2025 నుండి 27-03-2025 సాయంత్రం 3.00గం.ల వరకు
షెడ్యూల్ చివరి తేదీ : 28-03-2025 మధ్యాహ్నం 4.00గం.ల వరకు
షెడ్యూల్ తెరచు సమయం : 28-03-2025 తేదీ మ. 4.00గం.ల తరువాత

అడ్రస్: డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ QA&QC(PR)
సబ్ - డివిజన్, మదనపల్లి

Deputy Executive Engineer
QA&QC (PR)
Sub-Division, Madanapalli

విధ్యార్ధిని మరణానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

-ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జమ్మలమడుగులోని నాగలకట్ట ఎస్సీ హాస్టల్‌లో విధ్యార్ధిని మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సంయుక్త కార్యదర్శి బత్తల పీటర్ డిమాండ్ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సాంఘీక సంక్షేమ హాస్టల్‌లో డిగ్రీ విధ్యార్ధిని అక్షయ ఆత్మహత్యకు పాల్పడిందని ఇందుకు హాస్టల్ వార్డెన్, సిబ్బంది నిర్లక్ష్యం అన్నారు. ఇదే హాస్టల్‌లో గతంలో ఇద్దరు విధ్యార్థినులు ఆత్మహత్యలు చేసుకున్నా అధికారులు, సిబ్బందిలో మార్పు రావడం లేదన్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు విచారణ జరిపి ఎస్సీ హాస్టళ్లలో ఎందుకు ఇలా జరుగుతుందో గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని, మృతుడి కుటుంబానికి కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని, కుటుంబంలోని అందరికి ఉద్యోగ భధ్రత కల్పించి విధ్యార్ధిని మృతికి కారణమైన హాస్టల్ వార్డెన్, సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

పశువుల సంత బహిరంగ వేలం వాయిదా

విశాలాంధ్ర- రామాపురం : మండల కేంద్రంలో వారాంతపు శనివారం నిర్వహించే పశువుల సంత 2025బి2026 ఆర్థిక సంవత్సరంలో పశువుల సంతతో పాటు బస్టాండ్ గేటు వేలం శనివారం సాయంత్రం 3 గంటలకు సంత నిర్వహించే ప్రదేశంలో బహిరంగ వేలం నల్లగుట్టపల్లి సర్పంచ్ అయోధ్య పురం నాగభూషణ్ రెడ్డి ఆదేశాల మేరకు సొంత వేలం పాట నిర్వహించారని ఈ వేలం పాటలో సభ్యులందరూ పాల్గొన్నారని ప్రభుత్వం నిర్ణయించిన రేటు ఎక్కువగా ఉందని సభ్యులు ఎవరు పాట పాడకపోవడంతో ఈనెల 20వ తేదీ సాయంత్రం మూడు గంటలకు మళ్లీ వేలంపాట మొదలు వేస్తామని ఆయన అన్నారు. ఈనెల 20 న జరుగుతున్న వేలంపాటకు పాట పాడేందుకు సభ్యులందరూ హాజరుకావాలని ఆయన కోరారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం. రమేష్ రెడ్డి ఈవోపీఆర్డి పట్నాయక్ పంచాయతీ కార్యదర్శి నాగరాజు పంచాయతీ కార్యాలయం సిబ్బంది పాటకు వచ్చిన పాఠకులు పాల్గొన్నారు.

స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు

విశాలాంధ్ర-కడప : శనివారము జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయము నందు స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. నాగరాజు ఆధ్వర్యంలో కార్యాలయము ఆవరణంలోని పిచ్చి మొక్కలను చెత్తాచెదారం తొలగించి శుభ్రం చేయడం జరిగినది, లోపల మరియు బయట మొక్కలను ఏర్పాటు చేసి సంరక్షించవలెనని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి తెలియజేశారు. పరిశుభ్రత ఆరోగ్యాన్ని ఇస్తుంది-ఆరోగ్యం ఆనందాన్ని ఇస్తుందనియు మరియు అందరూ కూడా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయిస్తామని, నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాలు సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటామని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్రపరచడంలో సహాయం చేస్తామని, స్వచ్ఛ ఆంధ్రపై ప్రతిజ్ఞ చేయడం జరిగినది. తర్వాత కార్యాలయం ఆవరణములో మొక్కలు నాటి మరియు ప్రతి విభాగంలోని వారు వారి వారి విభాగం నందు శుభ్రం చేసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో డి ఐ ఓ డాక్టర్ ఉమామహేశ్వర్ కుమార్, డి పి ఎం ఓ డాక్టర్ శశి భూషణ్ రెడ్డి, సర్వ లెన్స్ ఆఫీసర్ డాక్టర్ వెంకట చంద్రారెడ్డి, డి ఎల్ ఎసిటీ ఓ డాక్టర్ రవి బాబు,జిల్లా మలేరియా అధికారి మనోరమ, డెమో భారతి, ఎస్టాబ్లిష్మెంట్ సిబ్బంది మరియు కార్యాలయంలోని ప్రతి విభాగ సిబ్బంది పాల్గొని స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమమును జయప్రదం చేశారు.

యశోద మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించిన మంత్రి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం రాయచోటి పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో నూతనంగా నిర్మించిన యశోద మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాయచోటి పట్టణంలో అందరికీ అందుబాటులో యశోద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయడం ఎంతో శుభ పరిణామమన్నారు. రాబోయే రోజులలో యశోద మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి దినదినాభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వాహకులు మంత్రివర్యులకు గజబాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

విశాలాంధ్ర -రాజంపేట : ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించి భావితరాలకు భవిష్యత్తు ఇవ్వడమే మన లక్ష్యంగా పనిచేయాలని స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీ ప్రసన్న, ఎంపీడీవో వరప్రసాద్, ఈవోపీఆర్డి హరి ప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని హస్తవరం హెచ్ చెర్లోపల్లి సచివాలయంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడడం అనేక అనర్థాలకు దారి తీస్తుందన్నారు. ఇది మితిమీరితే క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించి, ప్లాస్టిక్ రహిత సంచులను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ చొ ప్పా లక్ష్మీకర్ రెడ్డి మాట్లాడుతూ, “ప్లాస్టిక్ వల్ల మట్టికి, నీటికి, మన ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలుగుతోంది. కాబట్టి, మనం స్వచ్ఛతను అలవాటు చేసుకోవాలి, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా మానుకోవాలి. ఇది మన గ్రామం ఆదర్శంగా నిలవడానికి ఒక మంచి అవకాశం” అని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి ఇబ్రహీం మాట్లాడుతూ, “ఈ కార్యక్రమం ద్వారా ప్లాస్టిక్ నిషేధంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, స్వచ్ఛమైన గ్రామంగా మారేందుకు ఇది తొలి అడుగు” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నారాయణ, ఉపాధి కూలీలు, డ్వాక్రా మహిళలు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతిరోజూ రీయూజబుల్ బ్యాగ్‌లను వాడాలని, ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించాలని వారు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చల్లా ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అన్నదాత, విద్యా ప్రదాత, తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శనివారం స్థానిక కొర్రపాడు రోడ్డులోని పాతబస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమంలో స్వీటు కేసరి, పులగం అన్నం, పల్లీల చట్నీ, పచ్చి పులుసు, అరటి పళ్లు దాదాపు 1000మందికి మంచి రుచికరమైన నాణ్యమైన భోజనాన్ని ప్రజలకు వారి స్నేహితులు అందజేశారు. చల్లా రాజగోపాల్ యాదవ్ అందు బాటులో లేకున్నా ఆయన మిత్రులు అన్నదానంలో పాల్గొని అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో రామచంద్ర రాజు, ప్రసాద్, రవి, సీతంపల్లె రమణ పాల్గొన్నారు.

పోలేరమ్మకు సారె సమర్పించిన సిఐ, ఎస్ఐ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పట్టణంలోని చిదానంద నగర్‌లో వెలసిన కోట పోలేరమ్మ జాతర శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు వైభవంగా నిర్వహించడం జరుగుతోంది. అమ్మవారికి ఆనవాయితీగ పోలీస్ అధికారులు ప్రతి సంవత్సరము చీరే, సారె సమర్పించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఈ సంవత్సరం కూడా పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ నుంచి సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ కొండారెడ్డిలు శనివారం చీరే, సారె సమర్పించి, పూజాది కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు తీర్చుకోవడం జరిగింది.

వసతి గృహాలపై నిత్య పర్యవేక్షణ

విశాలాంధ్ర-కడప వైవీయూ : బోధన పరిశోధనలపరంగా బిజీగా ఉన్నప్పటికి వసతి గృహాల పర్యవేక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని యోగివేమన విద్యాలయ కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ ఎస్. రఘునాథరెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయంలోని తన చాంబర్లో విశ్వవిద్యాలయ వసతి గృహ సంక్షేమ అధికారులతో శనివారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను ఆరాతీశారు. అనంతరం మాట్లాడుతూ వసతి గృహాల్లోని విద్యార్థుల కోసం ఆంగ్ల, తెలుగు దినపత్రికలు తెప్పించనున్నామన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు, సమకాలీన సంఘటనలను ఎప్పటికప్పుడు తెలుసుకునే సౌకర్యం దినపత్రికల వల్ల కలుగుతుందన్నారు. విద్యార్థి నిల కోసం తైక్వాండో రెండో దశ శిక్షణ రెండు రోజుల్లో ప్రారంభించ నున్నమన్నారు. డీఎస్సీ రాసే వారి సంఖ్యను బట్టి శిక్షణ ఇవ్వాలనే ఆలోచన కూడా చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో వసతి గృహ సంక్షేమ అధికారులు డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్ రామ్ మనోహర్ రెడ్డి, డాక్టర్ వర ప్రభాకర్, డాక్టర్ డి.ఆర్.సతీష్ బాబు, డాక్టర్ అను ప్రసన్న, డాక్టర్ జిల్లెల్ల మెర్సీ విజేత, ప్రజా సంబంధాల విభాగ సంచాలకులు డాక్టర్ పి సరిత, డాక్టర్ టి.సురేశ్ బాబు, ప్రధాన ఆచార్యుల కార్యాలయం సిబ్బంది గాయత్రి పాల్గొన్నారు.

పబ్లిక్ పరీక్షలలో ఒత్తిడిని జయించి ర్యాంకులు సాధించాలి

జబర్దస్త్ కమెడియన్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : విజ్ డమ్ సిబిఎస్ఇ స్కూల్ లో చదివిన విద్యార్థిని విద్యార్థులు పబ్లిక్ పరీక్షలలో ఒత్తిడిని జయించి రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించాలని జబర్దస్త్ కామెడీ మిమిక్రి కళాకారుడు శాంతికుమార్ విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. శనివారం గుండాలపల్లి సమీపంలోని విజ్ డమ్ సిబిఎస్ఇ విద్యాసంస్థల యాజమాన్యం ఆద్వర్యంలో జరిగిన పదవ తరగతి విద్యార్దుల వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరం పాటు ఉపాధ్యాయులు విద్యార్దుల భవిష్యత్తు కోసం చెప్పిన పాఠాలను చక్కగా అవగాహన చేసుకుని సంతోషంగా పబ్లిక్ పరీక్షలు రాయాలన్నారు. ప్రతి ప్రశ్న క్షుణ్ణంగా అధ్యయనం చేసి సరైన సమాధానాలు రాయాలన్నారు. బయపడాల్సిన అవసరం లేదన్నారు. జబర్దస్త్ కామెడీ మిమిక్రీ కళాకారుడు శాంతికుమార్‌కు శాలువా కప్పి పూలమాల వేసి మెమొంటో అందజేసి ఘనంగా సన్మానించారు. కామెడీ సన్నివేశాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విజ్ డమ్ సిబిఎస్ఇ విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ టి ప్రదీప్, అడ్మిన్ డైరెక్టర్ టి మదన్ మోహన్, ప్రిన్సిపాల్ టి ప్రియాంక, ఉపాధ్యాయ బృందం, స్టాఫ్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్ ఆదేశాలతో జ్యోతి క్షేత్ర కూల్చివేత

భవనాల పునర్నిర్మాణ పనులు వేగవంతం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : శ్రీ అవధూత కాశి నాయన మండలంలోని జ్యోతి క్షేత్రంలో ఇటీవల ఫారెస్ట్ అధికారులు కూల్చివేసిన భవనాలను మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకుడు బసిరెడ్డి రవీంద్రారెడ్డి పర్యవేక్షణలో పునర్నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా రవీంద్రారెడ్డి మాట్లాడుతూ మంత్రి లోకేష్ ఆదేశాల మేరకు కూల్చి వేసిన భవనాల పునర్నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. జ జ్యోతి క్షేత్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. అతి త్వరలో కూల్చివేసిన భవనాలను పూర్తి చేసి పున ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందాం

విశాలాంధ్ర - రామాపురం : మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని మన రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర తీర్చిదిద్దుకోవడంలో మన వంతు సహకారాన్ని ఇస్తామని డిప్యూటీ తాసిల్దార్ కృపావతి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు నెలలో మూడోశని వారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రభుత్వ కార్యాలయల సముదాయంలో స్వచ్ఛంద కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రెవిన్యూ కార్యాలయం లో రెవెన్యూ సిబ్బంది చెత్తను తొలగించి శుభ్రం చేశారు.

అంజాద్ బాష ఆరోపణలు అర్ధరహితం

టిడిపి 24వ డివిజన్ ఇంచార్జి అశోక్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా తనపై చేసిన ఆరోపణలు అర్ధరహితమని టిడిపి 24 డివిజన్ ఇన్చార్జి అశోక్ రెడ్డి అన్నారు. శనివారం రాజారెడ్డి వీధిలోని ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేర చరిత్రకు తెరలేపింది వాళ్లే అన్నారు. అంజాద్ బాషా సోదరుడే అసాంఘిక శక్తులను పెంచి పోషించారని తెలిపారు. జగన్ నన్ను చూసి ఓటు వేయమని అడిగారంటే అంజాద్ బాషాకు చెడ్డ పేరు ఉందనే అర్థమన్నారు. దేవిరెడ్డి ఆదిత్య తనపై అసత్య ప్రచారం చేస్తున్నారని చెప్పారు. రౌడీ రాజకీయం చేసింది అహ్మద్ బాషానే అన్నారు. ఎమ్మెల్యే మాధవి ఇలాంటి వాటిని ప్రోత్సాహించరని పేర్కొన్నారు. గంజాయి, జూద స్థావరాలను పెట్టించి ఆడించేది అంజాద్ బాషా సోదరుడని తెలిపారు. వాటర్ కూడా నేనే తోలాలని దౌర్జన్యం చేసింది ఆదిత్య రెడ్డి అని చెప్పారు. వాళ్ళ అరాచకాలు చూడలేక వైసిపి వీడి టిడిపిలో చేరాలని పేర్కొన్నారు. లేనిపోని ఆరోపణలు చేస్తే చట్టపరంగా వెళ్తామని హెచ్చరించారు. సమావేశంలో బొమ్మిశెట్టి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

దుబాయ్‌లో ఘనంగా వైఎస్ఆర్ సీపీ ఆవిర్భావ వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైసీపీ ఎన్ఆర్ఐ వింగ్ సభ్యు లందరూ కలిసి కరామా ఏరి యాలో వైసీపీ 15వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహి చారని సయ్యద్ అక్రమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సయ్యద్ అక్రమ్ మాట్లాడుతూ వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా ప్రజా సంక్షేమం కొరకు పని చేసే పార్టీ అని మా అధి నాయకులు వై.యస్.జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో నడుస్తున్న పార్టీలో ఒక సామాన్య కార్యకర్తగా పనిచేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా 50 మందికి పండ్లు పంపిణీ చేసి విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యూఏఈ దుబాయ్ ఎన్ఆర్ఐ సభ్యులు చక్రి, ప్రేమ్ అన్నా, ఫయాం బాయ్, అజీజ్, అబ్దుల్లా, ఇర్షాద్ బాయ్, అనిల్, విజయ్, రఫీక్, బాల యేసు, జోగయ్య, రాము, రమేష్, శ్రీను, భాస్కర్, చిన్నా, గ్రాబేల్, జాన్స్ సన్, సతీష్, విజయ, ప్రభావతి, కుమారి, సునీత, శాంత, శ్రీ లక్ష్మీ, భారతి, లక్ష్మీ, శిరీషా మరియు భారీగా వై.యస్.ఆర్. కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర సంకల్పాన్ని నెరవేరుద్దాం

ఆర్ అండ్ బి ఈఈ సహదేవ రెడ్డి

విశాలాంధ్ర -రాజంపేట: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర సంకల్పాన్ని నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని ఆర్ అండ్ బి ఈఈ సహదేవ రెడ్డి అన్నారు. శనివారం రోడ్డు భవనాల కార్యాలయంలో స్వర్ణాంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పంపిన సంకేతాన్ని చదివి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కార్యాలయం ఆవరణంలో ఉన్నటువంటి చెత్త చెదరాన్ని తొలగించి పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది వెంకటేష్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య వెంకటా చలపతి మృతికి సంతాపం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా, అధ్యాపకులుగా ప్రొఫెసర్లుగా తీర్చిదిద్దిన విశ్రాంత ఆచార్యులు వెంకటా చలపతి మృతి విద్యా రంగానికి తీరని లోటు అని పలువురు అధ్యాపకులు సంతాపం వ్యక్తం చేశారు. కడపలోని ఎస్వీయూ పీజీ సెంటర్ పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ప్రారంభంలో స్కాలర్‌గా ప్రవేశించి ఆచార్యులుగా ఉద్యోగం పొందారన్నారు. రోడ్డు ప్రమాద రూపంలో అందరికీ దూరమై ఎంతో బాధ మిగిల్చారు. అంత్య క్రియలు శనివారం తిరుపతిలో నిర్వహించారు. ప్రొఫెసర్ చలపతి ఆకస్మిక మరణం కుటుంబానికి తీరని లోటని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఆయన పర్యవేక్షణలో డాక్టరేట్ అందుకున్న వై వియు పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఆచార్యులు పార్వతి, అధ్యాపకులు డా ఎ.టి. వినయ్ కుమార్, డా. బి.ఎస్.సురేంద్ర శర్మ, డా.రవిశేఖర్‌రెడ్డి, డా. పీర్ బాషా, వైవి యు ఎంబీఏ శాఖ సహాచార్యులు బి.గంగయ్య, డా.ఎం.దామోదర్ సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

బీజేపీ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రాష్ట్ర శాసనసభలో భారతీయ జనతా పార్టీ ఆధోని శాసనసభ్యుడు పార్థసారథి వాల్మీకి మత విద్వేష ప్రసంగం చేశారని సదరు శాసనసభ్యునిపై అనర్హత వేటు వేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పఠాన్ మహ్మద్ అలీఖాన్ డిమాండ్ చేశారు. శనివారం డీసీసీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మత విద్వేష ప్రసంగాలు చేయడం ఒక మతాన్ని ప్రత్యేకించి కించపరిచే విధంగా మాట్లాడడం శాసనసభ్యునికి తగదన్నారు.

ప్లాస్టిక్ కవర్ల వాడకంతో పర్యావరణానికి ప్రమాదం:కమిషనర్

విశాలాంధ్ర - జమ్మలమడుగు : ప్లాస్టిక్ కవర్లు, సంచులు వాడటం వల్ల పర్యావరణానికి పెను ముప్పు పొంచి ఉందని, అందువల్ల ప్లాస్టిక్ కవర్ల వడకం ప్రజలు పూర్తిగా నిషేధించాలని జమ్మలమడుగు మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్వర్ణఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ కవర్ల వినియోగం ఆపేద్దాం -మన భూమిని కాపాడుదాం అన్న నినాదంతో డ్వాక్రా సంఘాల మహిళలు, విద్యార్థినీ,విద్యార్థులతో కలిసి జమ్మలమడుగు పట్టణంలోని ప్రధాన కూడళ్ళలో ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణంలోని ప్రొద్దుటూరు రోడ్డు, ముద్దునూరు రోడ్లలో నిర్వహించి పాత బస్టాండ్ లోని గాంధీ కూడలి వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. అనంతరం కమిషనర్ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో, దుకాణాలలో ప్రజలు దుకాణ దారులు ప్లాస్టిక్ కవర్ల వాడడం వల్ల వచ్చే అనర్థాల పై అవగాహన చేసుకుని ప్లాస్టిక్ కవర్ల వాడకం పూర్తిగా నిలిపి వేయాలని కోరారు. అనంతరం పట్టణంలోని పలు హోటల్లలో, దుకాణాలలో ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్న వారిపై దాడులు నిర్వహించి దాదాపు 300 కేజీల ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకుని వాటిని కత్తిరించి మళ్ళీ వినియోగించకుండా దాల్మియా సిమెంట్ ఫ్యాక్టరీకి రీసైకిలింగ్ కోసం పంపించినట్లు, ప్లాస్టిక్ కవర్లో వినియో గించే దుకాణదారులపై రూ.6500 అపరాధ రుసుం విధించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సబ్ ఇన్స్పెక్టర్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటేష్, కౌన్సిలర్లు, మున్సిపల్ శానిటేషన్ సెక్రటరీలు, సిబ్బంది, పోలీస్ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ను బహిష్కరిద్దాం- సమాజాన్ని కాపాడుదాం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : ప్లాస్టిక్ సంచుల్లో బహిష్కరించి వస్త్ర సంచులను వినియోగించేలా అధికారులు ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని ఎంపీడీవో రమణారెడ్డి పేర్కొన్నారు. మూడో శనివారం సందర్భంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర భాగంగా మండలంలోని అన్ని పంచాయతీలలో ప్రత్యేక ర్యాలీలు, గ్రామసభలు నిర్వహించారు. రంగసముద్రం పంచా యతీలో జరిగిన గ్రామసభలో ఎంపీడీవోతో పాటు జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, ఉప మండల అధ్యక్షులు సి భాష పాల్గొన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు సమిష్టిగా ఇంటింటికి తిరిగి దీనిపై అవగాహన కల్పించాలని చెప్పారు. కో ఆప్షన్ సభ్యులు ఇషాక్, ఉపసర్పంచ్ నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ఎన్ని పంచాయతీలలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమము నిర్వహించారు.

రసాభాసగా మారిన మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : మండల పరిషత్ కార్యాల యంలో ఒంటిమిట్ట మండల సర్వసభ్య సమావేశం శనివారం నాడు ప్రారంభం అవగానే ఆర్డబ్ల్యూఎస్ ఏఈ తులసి రెడ్డి పని తీరుపై గొల్లపల్లి సర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, మాట్లాడుతూ గతంలో మోటర్లు రిపేరు చేస్తే వాటికి బిల్లులు చేయడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ తీరుపై మండిపడుతూ ఉద్యోగం చేస్తున్నారా లేక రాజకీయం చేస్తున్నారా అని ప్రశ్నించారు కొండమాచపల్లి సర్పంచ్ శివ నారాయణ ఏ ఈ పనితీరుపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు సర్వసభ్య సమావేశం రస భాసాగా మారడంతో పోలీసులు కలగజేసుకొని వాదనలు వీడి సామరస్యంగా చర్చించుకోవాలని అధికారులను ప్రజా ప్రతినిధులను సూచించారు. స్పెషల్ ఆఫీసర్ బ్రహ్మయ్య, ఎంపీపీ అక్కి లక్ష్మీదేవి, ఎంపీడీవో ప్రసాద్ మీరు మాట్లాడుతూ వేసవికాలం ప్రారంభం అవడంతో ప్రధానంగా నీటి ఎద్దడిని నివారించేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఒకే సమస్యపై వాదనలు చేయడం సమంజసం కాదని ఏదైనా పరిష్కారం దిశగా అధికారులు పనులు చేయాలని సూచించారు అనంతరం విద్యా, వైద్యం, అగ్రికల్చర్, ఉపాధి హామీ, పనుల పై చర్చించడం జరిగింది ఒంటిమిట్ట కోదండ రామాలయం స్టేట్ టెంపుల్ అయినందున ఏప్రిల్ 6 నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కాల్ ఉన్న నేపథ్యంలో పారిశుద్ధ్యం లాంటి పనులపై పంచాయతీ అధికారులు దృష్టి సారించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మంటపంపల్లి ఎంపీటీసీ సుంకేసుల భాష, నారాయణరెడ్డి, ఆప్షన్ నెంబర్ మహమ్మద్ రఫీ, సర్పంచ్ కత్తి సుజాత, సర్పంచ్ అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వతన్ ఆఫీసును సందర్శించిన రవాణా శాఖ మంత్రి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం రాయచోటి పట్టణంలోని ఠాణా సర్కిల్, సుండుపల్లి రోడ్డు వైపు ఉన్న తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి వతన్ నిస్సార్ ఆఫీస్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి రామ్ సాయి రెడ్డి కు వతన్ నిస్సార్ పూలబోకే అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి శ్రేణులు పట్టణ అధ్యక్షుడు బోనుమల ఖాదర్ వలీ, శ్రీనివాసులు రెడ్డి, (కోడి శీను) మున్సిపల్ మార్కెట్ కాంట్రాక్టర్ ఎ. ఇషాద్ ఖాన్, రంజిత్, అంగూర్, రవీందర్ నాయుడు,మైనుద్దీన్, రాయచోటి నియోజవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు వతన్ సలీం, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైవీయూలో స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర-కడప వైవీయూ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని యోగి వేమన విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. విశ్వవిద్యాలయంలోని హ్యూమానిటీస్, గురుకులం, ప్రిన్సిపల్ కార్యాలయ ప్రాంగణం, సైన్స్ బ్లాక్‌లలో విద్యార్థులు స్వచ్ఛందంగా పరిసరాలలో ఉన్న చెత్తాచెదారం, వ్యర్థాలను తొలగించారు. విశ్వవిద్యాలయ కళాశాల ప్రధాన ఆచార్యులు ప్రొఫెసర్ ఎస్ రఘునాథరెడ్డి విద్యార్థులతో కలసి పరిసరాలలోని వ్యర్థాలను తొలగించి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రారంభించారు. స్వచ్ఛ ఆంధ్ర నోడల్ ఆఫీసర్ డాక్టర్ కె.లలిత, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకట్రామిరెడ్డి, ఎన్ఎస్ఎస్ పిఓలు విద్యార్థులతో కలిసి శ్రమదానం చేసి విద్యార్థులలో స్వచ్ఛ స్ఫూర్తిని నింపారు. డీన్లు ఆచార్య చంద్ర ఓబుల రెడ్డి, ఆచార్య సుబ్బరాయుడు, ఎన్.ఎస్.ఎస్ సమన్వయకర్త డాక్టర్ వెంకట రామిరెడ్డి, ప్రజా సంబంధాల విభాగ సంచాలకులు డాక్టర్ పి సరిత, విశ్వవిద్యాలయ విద్యార్థులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ యూనిట్ల పిఓలు, వాలంటీర్లు, పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ను నిషేధించాలి:ఎంపిడివో

విశాలాంధ్ర -మైలవరం : ప్లాస్టిక్ కవర్లు, సంచులు వాడటం వల్ల రాబోవు కాలంలో పర్యావరణమునకు పెనుముప్పు పొంచి ఉందని అందువల్ల ప్లాస్టిక్ నిషేధించాలని మండల అభివృద్ధి అధికారి రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం ఉదయం స్వర్ణాంధ్ర -స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా మండలంలోని దొమ్మర నంద్యాల గ్రామం లో దుకాణాలు మరియు ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలు మరియు తడి చెత్త పొడి చెత్త ఆవశ్యకత, పరిసరాల పరిశుభ్రత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్ర రెడ్డి పంచాయతీ సెక్రెటరీ రామ్మోహన్ రెడ్డి మరియు సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్షయ కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుంది

బాలికల వసతి గృహాల పై నిరంతరం పర్యవేక్షణ -హాస్టల్ వార్డెన్, సిబ్బందిపై వేటు

ఏఎస్ డబ్ల్యూఓ ను వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతున్న ప్రజా సంఘాలు

విశాలాంధ్ర - జమ్మలమడుగు : విద్యార్థిని అక్షయ (19) శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడ్డడం జరిగింది. జమ్మలమడుగు పట్టణంలోని ప్రజా సంఘాలు శుక్రవారం రాత్రి 12 గంటల వరకు పెద్ద ఎత్తున ఆందోళనలు చేయడంతో ప్రభుత్వ యంత్రాంగం కదిలింది. జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ అక్షయ కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. బాధిత కుటుంబానికి తమ సొంత ట్రస్ట్ నుండి లక్ష రూపాయలను ఆర్థిక సాయాన్ని అందించామన్నారు. ఇక పై జమ్మలమడుగు పట్టణంలో ఉన్న బాలికల వసతి గృహాల పై నిరంతరం పర్యవేక్షణ చేస్తామని భూపేష్ రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కే.సరస్వతి మాట్లాడుతూ హాస్టల్ వార్డెన్ బి.ప్రభావతిని వెంటనే విధులు నుండి తప్పించి సస్పెండ్ చేశామన్నారు. అలాగే హాస్టల్లో పని చేస్తున్న ఇద్దరు సిబ్బందిని విధుల నుండి రిమూవ్ చేశామని తెలిపారు. సిపిఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఏఎస్ డబ్ల్యూఓ బి.గురు ప్రసాద్‌ను వెంటనే ప్రభుత్వం సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఏఎస్‌డబ్ల్యూ ఓ పర్యవేక్షణ లేకపోవడం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే ఆయనను విధుల నుండి తప్పించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు యూత్ నాగేశ్వర్ రెడ్డి, నవనీష్ రెడ్డి, అర్బన్ సీఐ లింగప్ప,కూటమి నాయకులు, ప్రజా సంఘాలు మరియు అధికారులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లు వాడకం హానికరం

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని పరిధిలో ఉన్న గ్రామాల వారిగా ప్లాస్టిక్ కవర్లు వాడడం వల్ల పర్యావరణానికి పెనుముప్పు పొంచి ఉందని, అందువల్ల ప్లాస్టిక్ కవర్లన పూర్తిగా నిషేధించాలని ఎంపీడీవో వెంగమునిరెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంతో భాగంగా శనివారం మండల పరిషత్ కార్యాలయం ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి వెంగముని రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛంద మూడో శనివారం లో కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే మండల కేంద్రంలోని పలు దుకాణాలు, పలు ఇండ్లకు వెళ్లి ప్లాస్టిక్ కవర్లు వాడడం వల్ల కలిగే నష్టాలు, తడి చెత్త,పొడి చెత్త ఆవశ్యకత, పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. అనంతరం స్వచ్ఛభారత్ ర్యాలీ, ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో ఏవో మల్లికార్జున, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, ఇన్చార్జి ఈవోపీఆర్డి సురేష్ బాబు, పంచాయతీరాజ్ ఏఈ సుధీర్‌తో సహా వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, అంగన్వాడి సూపర్వైజర్, శారద, పంచాయతీరాజ్, వెలుగు,మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల గృహాల లబ్ధిదారులకు అదనపు సాయం

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని హౌసింగ్ గృహాల లబ్ధిదారులకు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించిన వారికి కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా 50,000, 75,000, 25,000 అదనంగా ఆర్థిక సహాయం అందిస్తుందని గ్రామీణ ప్రాంతాలలో ఉన్న హౌసింగ్ లబ్ధిదారులు ఈనెల 15న, 24తేదీ లోపల నమోదు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హౌసింగ్ లబ్ధిదారులు తప్పనిసరిగా కార్యాలయంలో చేయించుకోవాలని మండల అభివృద్ధి అధికారి వెంగముని రెడ్డి పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా మంజూరైన హౌసింగ్ గృహాల లబ్ధిదారులు సచివాలయం పరిధిలో గాని ఇంజనీరింగ్ అధికారుల దగ్గర గాని నమోదు చేయించుకోవాలని హౌసింగ్ ఏఈ నాగజ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

రక్త దానం - ప్రాణదానంతో సమానం

మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్టణంలోని సిఎస్ఐ క్యాంబెల్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న ఏరువ హరినాథ్ రెడ్డి అనే వ్యక్తి కి రక్తం తక్కువ ఉండటంతో బి పాజిటివ్ రక్తం అత్య అవసరం కాగా వారు శనివారం మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ అహమద్ హుస్సేన్ ను సంప్రదించారు. వారు వెంటనే స్పందించి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యుడు అయిన కె.గురు కుమార్ చేత బి పాజిటివ్ రక్తదానం చేయించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావు,అహమద్ హుస్సేన్, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. లిరక్త దాత అయినటువంటి కె.గురు కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రజల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

టిడిపి ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు నియోజకవర్గంలోని ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం జమ్మలమడుగు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి నాయకులు, టిడిపి నాయకులు, కార్య కర్తలతో కలిసి నియోజకవర్గంలోని ప్రజలతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా తమ ప్రాంతాల్లోని ఆయా సమస్యల పై భూపేష్ రెడ్డికి ప్రజలు వినతులు అందజేసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు యూత్ నాగేశ్వర్ రెడ్డి,నవనీష్ రెడ్డి,నాయకులు,కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

విశాలాంధ్ర-లింగాల: లింగాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఇంటర్ పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీరాములు మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని వసతులు ఏర్పాటు చేశామన్నారు. మొదటి సంవత్సరం పరీక్షలకు 142 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా వందశాతం హాజరయ్యారన్నారు. అలాగే రెండవ సంవత్సరం పరీక్షలకు 107 మంది విద్యార్థుల్లో 106 మంది హాజరయ్యారని ఆయన తెలిపారు. పరీక్షల నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్రపై విద్యార్థుల ర్యాలీ

విశాలాంధ్ర-లింగాల: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర అవగాహన కార్యక్రమం పై లింగాల హైస్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో గ్రామంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల విద్యాసహాయకులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను ఎప్పుడైతే మనం పరిశుభ్రంగా ఉంచుకుంటామో, అప్పుడే మన ప్రభుత్వ స్వప్నం సాకారమ వుతుందని, స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమ విజయవంతానికి సమాజం లోని ప్రతి పౌరుడు పాటుపడినప్పుడే ప్రగతి సాధ్యమ వుతుందని, పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు అకుంఠిత దీక్షతో మొక్కల పెంపకం, జీవవైవిధ్య పరిరక్షణకు కృషి చేయాలని పేర్కొన్నారు. అనం తరం ఏర్పాటు చేసిన మానవహారంలో ఉపాధ్యా యులు విద్యార్థులచే స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు పెన్నుల వితరణ

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయి చైతన్య విద్యాసంస్థల కరస్పాండెంట్ నారాయణరెడ్డి సహకారంతో పులివెందుల తాలూకా వైసిపి యువజన విభాగం అధ్యక్షుడు వి. రామ్ లక్ష్మణ్ రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పబ్లిక్ పరీక్షలు బాగా రాయాలనే ఉద్దేశంతో పులివెందులోని గవర్నమెంట్ ప్రవేట్ పాఠశాలలో చదువుతున్న 10 వ తరగతి విద్యార్థులకు పెన్నులు అందించారు. అనంతరం చైతన్య జూనియర్ కాలేజీ కరస్పాండెంట్ నారాయణరెడ్డి,రామ్ లక్ష్మణ్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డిలు మాట్లాడుతూ 10 వ తరగతి విద్యార్థులు పరీక్షలు బాగా రాసి మంచి ప్రతిభ చూపాలన్నారు. విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించాలని కోరుకున్నారు పదో తరగతి విద్యార్థుల కోసం పెన్నులు వితరణ చేసిన సాయి చైతన్య విద్యా సంస్థల కరస్పాండెంట్ నారాయణ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు

పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షలకు ఉచిత శిక్షణ

విశాలాంధ్ర - కలికిరి : 15 కలికిరి మండల కేంద్రంలో శనివారం పాలిటెక్నిక్ పాఠశాల నందు పాలిటెక్నిక్ సాంకేతిక విద్య లో ప్రవేశాల కొరకు -2025 ప్రవేశ పరీక్షలకు కలికిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో ఉచిత శిక్షణ తో పాటు స్టడీ మెటీరియల్ ఉచితంగా ను ఇవ్వనున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2024 - 25 విద్యా సంవత్సరం 10 వ తరగతి పరీక్షలకు హాజరు కానున్న విద్యార్థులు అర్హులని తెలిపారు. ఏప్రిల్ 1 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని టీబీ రోడ్డు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ప్రతి నెల మూడవ శనివారం ఈ స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేస్తారని వైద్యాధికారి నల్లబల్లి హిమబిందు పేర్కొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ ప్రోగ్రామ్‌కు సంబంధించి ప్రతి నెల ఒక థీమ్ ఇస్తారని ఈ నెలకు సంబంధించి ప్లాస్టిక్ వాడకం నివారించాలని ఇవ్వడం జరిగిందన్నారు. కావున ఫీల్డ్‌లో ప్రజలకు ప్లాస్టిక్ వాడకం వాటి వలన జరిగే నష్టాలను గురించి సిబ్బందికి అవగాహన కల్పించారు. అలాగే త్రిపి ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపి ప్రతిజ్ఞ చేయించారు. సిబ్బంది మరియు ప్రజలందరూ మన రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్రగా తీర్చిదిద్దుదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఓఎంవి సుబ్బారెడ్డి మరియు ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక శ్రీరాముల పేటలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. శివప్రసాద్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమం చేస్తారని, ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రతి నెల ఒక థీమ్ ఇస్తారని ఈ నెలకు సంబంధించి ప్లాస్టిక్ వాడకం నివారించాలని ఇచ్చారని కావున సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలన్నారు. ప్రజలందరూ మన రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్రగా తీర్చిదిద్దాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. భరత్ నారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రాలను ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర- పీలేరు: రోజురోజుకు మండుతున్న ఎండలు తీవ్రతరం కానున్న దంతో పట్టణ ప్రధాన కూడళ్ళు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, జన సంచార ప్రదేశాల్లో చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని పీలేరు మండల తహశీల్దార్ భీమేశ్వరరావు అన్నారు. అంతేకాకుండా ప్రజల దాహార్తి తీర్చడానికి ప్రజా ప్రతినిధులు వ్యాపా రస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చలువ పందిళ్ళు వేసి మట్టి కుండలో త్రాగునీరు అందించాలని అన్నారు. ఉష్ణోగ్రతలు పెరిగి రికార్డ్ స్థాయిలో ఎండలు మండుతూ ఉండడంతో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని అదే క్రమంలో ప్రజలు అనవసరంగా ఎండలకు తిరగకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ తగినంతగా నీరు తాగుతూ ఉపశమనం పొందాలని తహశీల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో రామ్మోహన్ పాల్గొన్నారు.

ఆసుపత్రికి దుప్పట్లు వితరణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక కడప రోడ్డులోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో మంచాలపై ఉన్న పరుపులకు దుప్పట్లను మండల ఎన్డీఏ కూటమి పర్యవేక్షకులు తప్పెట్ల మధుసూదన్ రెడ్డి వితరణ చేశారు. శనివారం ఆయన ఆసుపత్రిని సందర్శించి ఇక్కడి సిబ్బందితో మాట్లాడారు. రోగులకు అవసరమైన మందులు అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. తాను కూడా ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి ద్వారా ఉన్నతాధికారులతో మందుల సరఫరాపై చర్చిస్తానని స్పష్టత నిచ్చారు. దుప్పట్లు వితరణపై రోగులు హర్షం వ్యక్తం చేస్తూ మధుసూదన్‌రెడ్డి, కూటమి శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ప్రధాన వైద్యులు శ్రీనాథరెడ్డి, సూపర్‌వైజర్ ఓబులేసుతో పాటు కూటమి శ్రేణులు సంజీవరెడ్డి, చిన్నసేన్, చాంద్‌భాష, మున్నా, గంగాధర్‌రెడ్డి పాల్గొన్నారు.

బహుజనుల రాజ్యాధికార దిక్సూచి కాన్షీరామ్

విశాలాంధ్ర- మదనపల్లె : .బహుజనుల రాజ్యాధికార దిక్సూచి మాన్యశ్రీ కాన్షీరామ్ అని బహుజనసేన రాష్ట్రాధ్యక్షులు శ్రీచందు అన్నారు. శనివారం కాన్షీరామ్ 91వ జయంతి వేడుకలను స్థానిక మెట్రో కాంప్లెక్ష వద్ద బహుజనసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాన్షీరామ్ చిత్రపటం వద్ద ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గిన్నెల మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రూపక్ నాయక్, భానుప్రకాష్ వర్మ, పట్టణ నాయకులు మావిళ్ళ వెంకటేష్, జెన్నీత్, షాలేం, భరత్ తదితరులు పాల్గొన్నారు. బాస్ ఆధ్వర్యంలో- సామ్రాట్ అశోకుడే అంబేద్కర్, బాబా సాహెబ్ కలల పంట కాన్షిరామ్ అని ఆయన 91వ జయంతి సభలో బాస్ వ్యవస్థాపకుడు పీటీయం శివప్రసాద్ స్పష్టం చేశారు. శనివారం స్థానిక బాస్ కార్యాలయం నందు బహుజన్ సమాజ్ పార్టీ నిర్మాత కాన్షిరామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారతీయ అంబేద్కర్ సేన (బాస్) ఆధ్వర్యంలో జరిగిన ఈవేడుకల్లో కాన్షిరామ్ చిత్రపటానికి నేతలు పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో బాస్ జిల్లా కన్వీనర్ ముత్యాల మోహన్, కోశాధికారి నీరుగట్టి రమణ, మైనార్టీ వింగ్ కన్వీనర్ టి.ఎ. పీర్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

కూటమి పర్యవేక్షకులు తప్పెట్ల మధు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పారిశుధ్య కార్మికులకు అవసరమైన వస్తు సామాగ్రిని శనివారం మండల ఎన్డీఏ కూటమి పర్యవేక్షకులు తప్పెట్ల మధుసూదన్‌రెడ్డి, కమీషనర్ శేషఫణి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందని వీరికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందని స్పష్టం చేశారు. కార్మికులు తమ ఆరోగ్యాలను పరిరక్షించు కుంటూ విధులు సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్ర మంలో వార్డు పర్యావరణ కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

జ్యోతి క్షేత్ర అభివృద్ధికి నిధులు అందజేసిన రితీష్ రెడ్డి

విశాలాంధ్ర-బద్వేల్ : నారా లోకేష్ ఆదేశాల మేరకు శ్రీ అవధూత కాశినాయన ఆశ్రమాన్ని మరో మారు సందర్శించిన రాష్ట్ర ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల బోర్డ్ చైర్మన్ కెకె చౌదరి, బద్వేల్ టిడిపి నియోజకవర్గం ఇంచార్జ్ రితీష్ రెడ్డి. అధికారులు కూల్చివేసిన భవనాలను పునః ప్రారంభించేందుకు పనులు మొదలుపెట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ భక్తుల మనోభావాలు దెబ్బతినేలా తొందరపాటు చర్యలకు దిగడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. కొంతమంది వైసిపి నాయకులు పూర్తి విషయాలు తెలుసుకోకుండా నోటికి వచ్చిన విధంగా మాట్లాడుతున్నారు. కీర్తిశేషులు మాజీ మంత్రి వీరారెడ్డి హయాంలో టిడిపి ప్రభుత్వంలోనే ఈ ఆశ్రమానికి విద్యుత్ మరియు రహదారి ఏర్పాటు చేసి అన్ని విధాలుగా సహాయం చేశాం.తాను ఈ మండల వాసిని అని చెప్పుకునే ఒక నాయకుడు ఈ కాశినాయన క్షేత్రానికి ఏమి చేశాడో చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు ఆశ్రమ విషయంలో అవాకులు చవాకులు మాట్లాడకుండా ఆశ్రమ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా రావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆలయ అభివృద్ధికి ఐదు లక్షలు చెక్కును విరాళంగా అందజేశారు.

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర- రైల్వేకోడూరు : మండలంలో ఈ నెల మార్చి 17 తారీఖున సోమవారం ఉదయం నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి కె బాలసుబ్రమణ్యం ఆదేశాల మేరకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యాశాఖ అధికారులు ఎ కోదండనాయుడు, డి సుందరంబాబు పాత్రికేయులకు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల మార్చి 17 తారీఖు నుండి 31 వరకు జరుగుతాయన్నారు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్ధ గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. 6 పబ్లిక్ పరీక్షా కేంద్రాలు గవర్నమెంట్ హైస్కూల్ లో ఎ అండ్ బి రెండు కేంద్రాలు, బాలికల ఉన్నత పాఠశాల, హెచ్ఎంఎం హైస్కూల్ ఎయిడెడ్ స్కూల్,అనంతరాజుపేట జెడ్పీ హైస్కూల్, సెయింట్ మేరీ హైస్కూల్ మొత్తం ఆరు పరీక్ష కేంద్రాలలో 1173 మంది విద్యార్థులు వ్రాస్తారన్నారు. 6 పబ్లిక్ పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించామన్నారు. ఎక్కడ ఎలాంటి అవకతవకలు జరగకుండా పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరగడానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

మిట్స్‌లో ఐపీ అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపం లోని మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ (మిట్స్) కళాశాల నందు మిట్స్ మేధో సంపత్తి సౌకర్యాల కేంద్రం వారు జాతీయ ఐపీ ఔట్రీచ్ మిషన్‌లో భాగంగా ఒక రోజు ఐపీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమం విద్యార్థులు, అధ్యాపకులు మరియు ఔత్సాహిక వ్యవస్థాపకులలో మేధో సంపత్తి హక్కుల గురించి అవగాహన మరియు అవగాహన పెంచడం లక్ష్యంగా నిర్వహించి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఈ కార్యకమం కు ముఖ్య అతిథిగా అశోక్ దొప్పలపూడి, డైరెక్టర్, ఐపిఆర్ ట్రైబ్, హైదరాబాద్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ పేటెంట్లు, కాపీరైట్‌లు మరియు ట్రేడ్‌మార్క్‌ల యొక్క ముఖ్య అంశాలను హైలైట్ చేశారు. భారతదేశంలో అభివృద్ధి చెందు తున్న ఐపి ల్యాండ్‌స్కేప్‌పై విలువైన అంతర్దృష్టులను అందించారు. యుటిలిటీ పేటెంట్ యంత్రాలు, ప్రక్రియలు, పదార్థం యొక్క కూర్పులు మరియు తయారీ వస్తువులు వంటి విస్తృత శ్రేణి ఆవిష్కరణలను కవర్ చేస్తుంది అని, ఇది ప్రపంచవ్యాప్తంగా జారీ చేయబడిన అత్యంత సాధారణ రకం పేటెంట్ గా నిర్ధారించబ డుతుందని అన్నారు. ప్రస్తుత పరిశోధకులు వివిధ రంగాలలో ఆవిష్కరణలను అందించిన సంవత్సరాల తరబడి పెరిగిన పేటెంట్ ఉత్పత్తి, ప్రత్యేక శాస్త్రవేత్తలు మరియు ఇంజనీర్లు అధ్యయనం చేసే అన్ని విషయాలను సామాన్య పరిశీలకులు అర్థం చేసుకోనేల ఫైల్ చేయడం గురుంచి వివరించారు.పేటెంట్లు పరిశోధన దృష్టిని సూచిస్తాయి మరియు చివరికి ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావగల ఉపయోగకరమైనదిగా పరిశోధనలను అనువదించ చడానికి మొదటి అడుగుఅని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ ఆర్. తులసిరామ్ నాయుడు, కోఆర్డినేటర్ అడ్వైజర్-ఆర్ డి అండ్ కన్సల్టెన్సీ, డాక్టర్ పి. శివయ్య, కో-ఆర్డినేటర్ అసోసియేట్ డీన్-ఆర్ డి తదితరులు పాల్గొన్నారు.

వైరల్ స్టోర్ మెన్స్ వేర్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ చేతుల మీదుగా (వైరల్ స్టోర్) మెన్స్ వేర్ నీ ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైరల్ స్టోర్ యజమాన్యం తెదేపా నాయకులు ఆర్ శ్రీనివాసులు దాసరి బాబు ధన పాల జగన్ మిల్లు శీను కటారి కృష్ణ కౌన్సిలర్ కుర్ర రాధ యుపొరాల లక్ష్మీనారాయణ ముచ్చుమర్రి ప్రభాకర్ కటారి వీరన్న ధనపాల రవి పాశం మారుతి రాకెట్ రఫీ అక్బర్ పాలమాబు బెల్లం బుజ్జి తప్పట శశిధర్ రెడ్డి శ్రావణ్ శెట్టి సంతోష్ శెట్టి గూడూరు చిన్నరాయుడు తదితరులు అభిమానులు పాల్గొన్నారు.

మానవతా సంస్థకు బాడీ ఫ్రీజర్లు వితరణ

విశాలాంధ్ర-చెన్నూరు : మానవతా సేవా సంస్థకు చెన్నూరుకు చెందిన వారు మునలయ్య గారి జ్ఞాపకార్థం ఆయన కుమార్తెలు ఓబులమ్మ, సౌజన్య బాడీ ఫ్రీజర్‌ను సేవా సంస్థకు అందజేశారు. అదేవిధంగా రెడ్డి రమణమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు సుబ్బరాయుడు, శ్రీనివాసులు,చిన్న (ఆర్ఎస్ ఆర్ బ్రిక్స్) వారి అమ్మ జ్ఞాపకార్థం మానవతా సేవా సంస్థకు బాడీ ఫ్రీజర్‌ను అందజేయడం జరిగింది. ఇలాగే దాతలు ముందుకు వచ్చి సంస్థ తరపున మరిన్ని సేవలు చేయాలని మానవతా సేవా సంస్థ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ సభ్యులు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, పాలకొండ రెడ్డి, సంస్థ అధ్యక్షుడు ఆవుల బసిరెడ్డి, ఆటో బాబు పాల్గొన్నారు.

రంజాన్ సందర్భంగా పేదలకు బట్టలు పంపిణీ

విశాలాంధ్ర - రాజంపేట: ముస్లిం సోదరుల పవిత్ర పండుగ అయినటువంటి రంజాన్ మాసం సందర్భంగా శనివారం పట్టణ కేంద్రంలోని మన్నూరు లో 300 మంది నిరుపేద కుటుంబాలకు ముస్లిం మైనార్టీ నాయకులు గగ్గుటూరి హుమాయున్, గగ్గుటూరి జావిద్ భాష బట్టలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రంజాన్ మాసం సందర్భంగా పేద ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలను అందిస్తున్నామన్నారు. అందులో భాగంగానే మా తాతగారు గగ్గుటూరి ఉత్తయ్య కోరిక మేరకు నిత్యవసర వస్తువులతో పాటు పురుషులకు షర్టు, లుంగీ, మహిళలకు చీరలను పంపిణీ చేశామన్నారు. రంజాన్ పండుగను పేద ప్రజలు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి ఆధ్వ ర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్ర మంలో భాగంగా శనివారం పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ట్రాఫిక్ డిపార్ట్మెంట్, ఎస్.వి. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొల్యూషన్ కంట్రోల్ చేసేందుకు ప్రతి ఒక్కరి కృషి అవసరం అన్నారు. ప్రస్తుతం వాహనాల రద్దీ ఎక్కువ కావడం వల్ల శబ్ద కాలుష్యం వల్ల పర్యావరణం కాలుష్యం అవుతుందన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఆఫీస్ నుండి కోటిరెడ్డి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టే అవగాహన కల్పించారు.అనంతరం కోటిరెడ్డి సర్కిల్ వద్ద కమిషనర్ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను ప్రతి ఒక్కరితో చేయించారు.

ఘనంగా ముక్కంటేశ్వర స్వామి రథోత్సవం

విశాలాంధ్ర-రామసముద్రం: మండలంలోని ఊలపాడు పంచాయతీ నరసాపురం గ్రామంలో వెలిసిన శ్రీ పార్వతీ సమేతుడైన శ్రీ ముక్కంటేశ్వర స్వామి రథోత్సవం శనివారం కనుల విందుగా నిర్వహించారు ఆలయ అర్చకులు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు అభిషేకాలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు గ్రామ వీధులలో స్వామి ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగింది జానపద కళలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి

ప్రజాసేవ చేయడమే సనాతన ధర్మం:చింతామోహన్

విశాలాంధ్ర-మదనపల్లె:- ప్రజా సేవ చేయడమే సనాతన ధర్మమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కేంద్రమంత్రి, మాజీ ఎంపీ చింతామోహన్ అన్నారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డి సాహెబ్ తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చింతామోహన్ మాట్లాడుతూ మదనపల్లె ను స్వర్గలోకమని, ఇక్కడున్న వాతావరణం ప్రపంచంలో ఎక్కడా లేదని తెలిపారు. అందుకోసమే 1905లో ఆంగ్లేయులు శానిటోరియం వద్ద టీబీ హాస్పిటల్ ను నెలకొల్పి ఎన్నో వేల ప్రాణాలు కాపాడారని వివరించారు. ప్రపంచంలో ఎక్కడా టీబీకి చికిత్స లేదని, ఆ వ్యాధి సోకిన వారు మరణించాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. అలాంటి సమయంలో శానిటోరియం వద్ద టీబీ హాస్పిటల్ ను ఏర్పాటు చేసి ఎన్నో వేల ప్రాణాలు కాపాడారని కీర్తించారు. మదనపల్లె మెడికల్ కాలేజ్ ను ప్రైవేట్ పరం చేయకూడదని, ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. కాన్షీరామ్ బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ అధికారం కట్టబెట్టేందుకు తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. ప్రజలకు సేవ చేయడమే పరమావధిని సూచించారు.

సామాజిక తనిఖీలు

విశాలాంధ్ర- కలికిరి: 15 స్థానిక మండల కేంద్రంలో శనివారం ఎంఈఓ కార్యాలయం దగ్గర జడ్పీ ఉన్నత పాఠశాల లో ఎంపీడీవో భానుమూర్తి రావు, ఎన్ఆర్ ఈజీఎస్ ఏపీవో సుజాత , ల ఆధ్వ ర్యంలో సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. కార్యక్రమా తనిఖీ అధికారులుగా అన్నమయ్య జిల్లా డ్వామా పిడి అధికారి వెంకటరత్నం, సిఆర్పి లు శ్రీనివాసులు మొన్నట్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డోమా పిడి వెంకటరత్నం మాట్లాడుతూ.. కలికిరి మండలంలో ఉన్న 14 గ్రామపంచా యతీలలో 2023 -2024 సంవత్సరానికి సంబంధించి ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా జరిగిన వివిధ రకాల అభివృద్ధి పనులకు సంబంధించి లెక్కలను ఆ పనులను తనకి చేశామని అన్నారు. అయితే 14 గ్రామ పంచాయతీలలో జరిగిన అన్ని రకాల పనులకు సంబంధించి లెక్కలను తనిఖీ చేయగా 3 లక్షల 3 5 వేల, 935, రూపాయలు రికవరీ చేయవలసినదిగా ఆదేశాలను ఇవ్వడం జరిగినదని తెలిపారు. ఈ సామాజిక తనిఖీ కార్యక్రమంలో ఆయా పంచాయతీ గ్రామాల టిఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు ,ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాలతో భూమండలం చెత్తకుండీలా మారుతుంది

విశాలాంధ్ర-రాయచోటి: ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ వ్యర్థాలతో భూమండలం కొంతకాలానికి చెత్తకుండీలా మారుతుందని శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వినియోగం, దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ కోఆర్డినేటర్ సుబ్బయ్య, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కే.రెడ్డయ్య, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదర్శ పురపాలికగా ఎర్రగుంట్ల: కమీషనర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర- స్వచ్చాంధ్ర కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా ఎర్రగుంట్లను ఆదర్శ పురపాలికగా తీర్చిదిద్దుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మున్సిపల్ కమీషనర్ శేషఫణి అన్నారు. శనివారం పట్టణ ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించిన కార్యక్రమాలలో ఆయన పాల్గొని శుభ్రతపై వివరించారు. ప్రతినెల మూడవ శనివారం ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఆయన గుర్తుచేశారు. మార్చి నెలలో ప్రత్యేకంగా సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించామని పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తున్న ప్లాస్టిక్‌ను రూపుమాపాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కమీషనర్ ప్రజలకు సూచించారు. పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన సూచించారు. ఇళ్లలోని చెత్తాచెదారాన్ని పారిశుధ్య వాహనాలకు మాత్రమే అందించాలని ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను కూడా పాటించాలని కమీషనర్ సూచించారు. కార్యక్రమంలో సచివాలయాల శానిటరీ కార్యదర్శులు, ఆర్‌పీలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.అంతకుముందు ర్యాలీ నిర్వహించి పరిశుభ్రతపై నినాదాలిచ్చారు.

సజావుగా వేలంపాట

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ అధ్యక్షతన మున్సిపల్ కమిషనరు రాముడు ఆధ్వర్యంలో నిర్వహించిన వేలంపాట సజావుగా సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలో కూలగాయల మార్కెట్, జంతువధశాల, వాహనాల పార్కింగ్‌కు వేలంపాట నిర్వహించామన్నారు. వారంతపు సంతకు శ్రీనివాసరెడ్డి రూ.51.35లక్షలు,వాహనా పార్కింగ్‌కు సంబంధించి రూ.34.35లక్షలకు పద్మావతి, జంతువధశాలకు సంబంధించి సుశీలమ్మ అను మహిళ రూ.4.41లక్షలు దక్కించుకున్నారని తెలిపారు. ఈ వేలంపాటలో మొత్తం రూ.90.11లక్షలు మున్సిపల్‌కు రాబడి వచ్చినట్లు కమిషనరు తెలిపారు.

ఫుడ్‌టెక్నాలజీలో స్వచ్ఛ-ఆంధ్ర

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణంలోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా "సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణ-పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించడం" అనే అంశం మీద శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారులు డాక్టర్. జయమ్మ డాక్టర్. నివేదిత మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు కళాశాల ప్రధాన భవనం వెనుక భాగంలో ఉన్న ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థ పదార్థాలను తొలగించి చెత్త కుండీలలో వేశారు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ అసోసియేట్ డీన్ అరుణ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారులు పి.డి డాక్టర్. రాజశేఖర్, కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.

'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో ఎంపీడీవో

విశాలాంధ్ర-చెన్నూరు: ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం సామాజిక బాధ్యత అని, పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉండవచ్చునని ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా రామనపల్లి, బయనపల్లి గ్రామాలలో ప్లాస్టిక్‌ను నివారించి పర్యావరణ కాలుష్యాన్ని నివారించడానికి మహిళా సంఘాలతో ర్యాలీ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ దుకాణ యజమానులతో ప్లాస్టిక్ కవర్ల బదులు కాటన్ సంచులను వాడాలని, వాటి వాడకం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామనపల్లె సర్పంచ్,మహిళా నాయకురాలు రామన శ్రీలక్ష్మి, బయనపల్లి సర్పంచ్ తుంగా చంద్ర యాదవ్, ఇఓపిఆర్డి సురేష్ బాబు, కార్యదర్శులు జగదీశ్వర్ రెడ్డి, గురువేశ్వరరావు, మహిళా సంఘాలు, అంగన్వాడి టీచర్లు, సచివాలయ సిబ్బంది, హరిత రాయబారులు, ఉపాధిహామి సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రజల్లో చైతన్యం రావాలి: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-పులివెందుల: పారిశుధ్యంపై ప్రజల్లో చైతన్యం రావాలని ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛ-ఆంధ్ర దినస్ పురస్కరించుకుని ఆయన పట్టణంలో శనివారం చీపుపు పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రత ఎక్కడ ఉంటుందో ఆరోగ్యం కూడా అక్కడే ఉంటుందన్నారు. పరిశుభ్రతపై పారిశుధ్య కార్మికులపైనే ఆధారపడకుండా మనవంత కర్తవ్యాన్ని నిర్వర్తించాలన్నారు. పారిశుధ్యం పట్ల ప్రభుత్వం కూడా పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని రామగోపాల్‌రెడ్డి వెల్లడించారు. ఇందుక మనవంత బాధ్యతగా ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు.

వినాయకనగర్‌లో చోరీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధి వినాయక నగర్‌లో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిందని పోలీసులు తెలిపారు. రెండు రోజుల క్రితం అబ్దుల్ సత్తార్ అనే వ్యక్తి తన ఇంటికి తాళం వేసి కుమార్తె వద్దకు వెళ్లారు. తిరిగి వచ్చి చూడగా ఇంటి తాళాలు పగులకొట్టి ఉండడాన్ని గమనించారు.బీరువా తాళాలు కూడా పగులకొట్టి ఉండడంతో పరిశీలించగా కొంత బంగారు, వెండి చోరీకి గురైనట్లు గుర్తించారు. ఎర్రగుంట్ల సిఐ నరేష్‌బాబు ఘటనా స్థలానికి చేరుకొని క్లూస్ టీమ్‌తో ఆధారాలు సేకరించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో
శ్రీరామ్ చిన్నబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మదనపల్లె: స్థానిక చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ లో రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చిన్నబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక టిడిపి నాయకులు ఖాదర్ ఖాన్, కొడవలి శివప్రసాద్, టిడిపి కార్యకర్తలు తోపాటు చైతన్య స్వచంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ , జనరల్ సెక్రెటరీ కవిత రాణి, అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జివిఎస్ బాబు , ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృష్ణ, చరణ్ , ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం తో పాటు ముత్తు ఆంగ్ల మాధ్యమ విద్యార్థిని విద్యార్థులు ఆనంద వృద్ధాశ్రమ సిబ్బంది వృద్ధులు తదితరులు పాల్గొన్నారు . శ్రీరామ్ చిన్నబాబు మాట్లాడుతూ సంస్థలో పిల్లలకు చేస్తున్న సేవలో చాలా బాగున్నాయనాన్నారు. మీ మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అనారు.

రాయచోటి ఘటనలో దాడికి పాల్పడిన వారిని శిక్షించాలి

ఆర్‌సీపీ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆర్ఎస్ఎస్ కనుసనల్లో నడుస్తున్న బిజెపి ప్రభుత్వం బెంగళూరు, హైదరాబాద్, కలకత్తా, కేరళ, దక్షిణ భారతదేశంలో, ముఖ్యంగా, రాయలసీమ ప్రాంతంలో బలపడటకు ప్రయోగాలు చేస్తుందని, అందులో మంచి విజయాలు రావడం వలన రాయచోటిలోనూ అదే ప్రయోగాలు చేసి తను అనుకున్న విజయాలను సాధించి రాక్షసానందం పొందుతుందని, ఆర్సి పి రవిశంకర్ రెడ్డి, టిడిపి అధికార ప్రతినిధి జిలాన్, అమీర్ బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అఫ్జల్‌ఖాన్, గౌస్ పీర్, సిఎస్ఐ టౌన్ చర్చ్ పాస్టర్ మోహన్ బాబు, ఇండిపెండెంట్ పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లెం భాస్కర్, సిపిఐ లిబరేషన్ ఓబయ్య, ఎన్ఆర్ సి, సిఏ ఏ కన్వీనర్ బాబు బాయ్, సిహెచ్ శివారెడ్డి, జాకీర్, సంఘ సేవకులు సలావుద్దీన్, రాయలసీమ మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి తస్లీమా, కాంగ్రెస్ పార్టీ గౌస్ బీర్, ఎస్పిఐ తాహిర్, వైయస్సార్ సిపి షఫీ అన్నారు. రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన, మతసామరస్యం - ప్రాధాన్యత అనే అంశంపై శనివారం నూర్జహాన్ కళ్యాణమండపం నందు రౌండ్ టేబుల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఐక్యతకు నిలయమైన రాయలసీమ ప్రాంతంలో మతచిచ్చులు చెలరేగుతున్నాయని, బిజెపి దాని అనుబంధ సంస్థలు పనిగట్టుకుని దాడులకు పూనుకుంటున్నారన్నారు. ముస్లింలపై దాడి చేసి వారే మాపై దాడి చేశారని కేసులు పెట్టి, అధికార అండతో చట్టసభలలో వారిని దోషులుగా చిత్రీకరించి అమాయకులైన ప్రజలను జైల్లో వేశారని వారన్నారు. రాయచోటి దాడిలో పోలీసులు అరెస్టు చేసిన వారిలో ఖాజీ వయస్సు మళ్ళిన అనారోగ్యంతో ఉన్న అనే మత గురువు 12 ,14, 16, సంవత్సరాలు వయసు కలిగిన పిల్లలను జైల్లో ఉంచారని వారు చింతించారు. బిజెపి చేస్తున్న వికృత చేష్టలకు సర్వ మతాల ప్రజలు విసిగి వేసారి పోతున్నారని, వారు తిరగబడే రోజు అత్యంత దగ్గరలోనే ఉందని, ప్రజలందరూ పోరాటాలకు సన్నద్ధం కావడానికి బిజెపి అధికంగా ప్రేరేపిస్తుందని, ముస్లిములు క్రైస్తవులు బౌద్ధులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజలు ఆందోళన బాట పట్టుటకు అందరం సమిష్టి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ సి పి నగర కార్యదర్శి మక్బుల్ భాష సిద్దిరామయ్య మడగలం ప్రసాద్ జోజప్ప జోసఫ్, షాజహాన్, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

రోగుల సౌకర్యార్థం బస్ షెల్టర్లు ఏర్పాటు :ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-పులివెందుల: రోగుల సౌకర్యార్థం బస్సు షెల్టర్లు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి వెల్లడించారు. పులివెందుల-కడప జిల్లా ప్రధాన రహదారిలో సర్వజనవైద్యశాల వద్ద సుమారు రూ.19లక్షలతో ఏర్పాటు చేసిన బస్సు షెల్టర్లును శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో ఉన్న ఏరియా ఆసుపత్రిని కడప రోడ్డులోని ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ఆసుపత్రిలోనికి మార్చడం వల్ల ప్రతిరోజు నిత్యం వందల మంది రోగులు, రోగులతో పాటు వచ్చే సహాయకులకు మెడికల్ కాలేజ్ నందు బస్ షెల్టర్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇటీవల మెడికల్ కాలేజ్ ఆసుపత్రిని సందర్శించిన శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి దృష్టికి అక్కడి రోగులు సిబ్బంది బస్సు షెల్టర్లు లేదన్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకొచ్చారు.వెంటనే స్పందించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి రోడ్డుకు ఇరువైపులా బస్సు షెల్టర్లను నిర్మించాలని శాసనమండలి సభ్యులు కోరడం జరిగింది. కార్యక్రమంలో నల్లచెరువుపల్లె మోపూరి దేవాలయం చైర్మన్ వెంకట రమణారెడ్డి, తొండూరు మాజీ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి,బిజెపి నాయకుడు భాను ప్రకాష్, దిద్దే కుంట చలమారెడ్డి, గంగిరెడ్డి, తాళ్లపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, మిరెడ్డి కృష్ణారెడి, రాజారెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు, యేసు, బస్సు షెల్టర్ కాంట్రాక్టర్లు నరసింహారెడ్డి, మల్లెల శ్రీనివాసులు, పులివెందుల ఆర్అండ్‌బి ఈఈ మాధవి, డీఈ జగదీశ్వర్ రెడ్డి, ఆర్అండ్‌బి అధికారులు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తే జరిమానా

డిప్యూటి జడ్పీ సిఇఓ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సమాజాన్ని పట్టి పీడిస్తున్న ప్లాస్టిక్ మహమ్మారిని సమూలంగా నిర్మూలిద్దాం అని స్థానిక అధికారులతో, సర్పంచులతో కలిసి స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ కవర్లు వినియోగించరాదని శనివారం ఉదయం టోల్ గేట్ గాంధీ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేయించారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం టౌన్ లో ప్రతి దుకాణానికి వెళ్లి ప్లాస్టిక్ కవర్లు విక్రయించరాదని దుకాణ యజమానులకు సూచించారు. ప్లాస్టిక్ వాడకం వలన భూమి, నీరు, గాలి కలుషితమై మానవుల ఆరోగ్యానికి హానికరం తలపెడతాయన్నారు. ప్లాస్టిక్ రహిత రైల్వే కోడూరుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ప్లాస్టిక్ వాడకం ప్రమాద కరమన్నారు. ప్లాస్టిక్ కవర్లు తయారు చేసే ఫ్యాక్టరీలను మూత వేస్తే ప్లాస్టిక్ కవర్లు రావు,ప్రజలందరూ గుడ్డ సంచులను అలవాటు చేసుకుంటారని దుకాణ యజమానులు అధికారుల ఎదుట అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీరాజ్ డిఇఇ తిప్పన బాల నరసింహులు, ఎంపిడిఓ సిహెచ్ నాగార్జునరావు, ఎఒ నగలపాటి చంద్రబాబు, ఎపిఒ మృత్యుంజయ నాయుడు, ఎపిఎం పందేటి వసుంధర, సర్పంచులు బుడిగి శివయ్య, నాయని హరికృష్ణారెడ్డి, ఆర్వీ రమణ,కొటగుండ్ల గోపి, ఆనాల చంగల్ రెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, నాయకులు పోతురాజు నవీన్ కుమార్,నార్జాల హేమరాజ్, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వేదాంత హాస్పిటల్స్‌లో లామినార్ ఫ్లో ఓటి ప్రారంభించిన పుత్తా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలోని ఐటిఐ సమీపంలో నూతనంగా నిర్మించిన వేదాంత హాస్పిటల్స్‌లో శనివారం లామినార్ ఫ్లో ఓటి ఆపరేషన్ థియేటర్‌ను టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యాధునిక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని కడప నగరంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై లాంటి నగరాలకు వెళ్లకుండా అన్ని సదుపాయాలతో అధునాతన టెక్నాలజీ ఆస్పత్రి ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. నిష్ణాతులైన వైద్య బృందం ఇక్కడ అందుబాటులో ఉందని తెలిపారు. జిల్లా ప్రజలు ఇప్పటికీ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా ఇతర రాష్ట్రాలకు వెళుతూ ఉన్నారని చెప్పారు. దీనిని అధిగమించేందుకు నగరంలో ఏర్పాటు చేసిన వేదాంత హాస్పిటల్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ క్రాంతి కుమార్, డాక్టర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ శివ శంకర్, డాక్టర్ దినేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకం పర్యావరణానికి పెనుముప్పు

కుడ చైర్మెన్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రజలు ప్లాస్టిక్ వాడకం వలన పర్యావరణానికి పెనుముప్పు పొంచి ఉందని ప్లాస్టిక్ ను సమూలంగా నిర్మూలిద్దాం అని కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి పిలుపునిచ్చారు.స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఓబులవారిపల్లి మండలంలోని అమృతవారిపల్లి గొల్లపల్లి గ్రామంలో ముక్కా రూపానందరెడ్డి చీపురు పట్టి పరిసరాలను పరిశుభ్రం చేసి స్థానికులలో చైతన్యం తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ నిర్మూలన కోసం స్వర్ణాంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజలందరూ సమిష్టిగా తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్య కరమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు. ప్లాస్టిక్ వాడకం పూర్తిగా మానేసి గుడ్డ సంచులను అలవాటు చేసుకోవాలన్నారు.ప్లాస్టిక్ పాత్రలలో ఆహారం హాని కరం,మట్టి పాత్రలు, స్టీల్, పింగాణీ పాత్రలు శ్రేయస్కరం అన్నారు.స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ఉద్యమంలో పాల్గొని పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు.ప్లాస్టిక్ వాడకాన్ని నివారించడానికి అందరం భాగస్వాములు అవుదామని అధికారుల చేత, ప్రజాప్రతినిధుల చేత, స్థానిక నాయకుల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మల్ రెడ్డి, పంచాయితీరాజ్ ఎఇ ఆంనేయప్రసాద్,బత్తిన వేణుగోపాల్ రెడ్డి,సిఐ పసుపుల వెంకటేశ్వర్లు, ఎస్ఐ మహేష్ నాయుడు, పొన్నాటి వాసుదేవరెడ్డి, సింగమాల మహేంధర్ రెడ్డి, పిఎస్ వేణు,వేమన సుబ్రమణ్యంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

భక్త కన్నప్ప జన్మస్థలిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం

శివాలయంలో సినీ హీరో మంచు విష్ణు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -రాజంపేట: పరమ శివుడు భక్తుడైన కన్నప్ప జన్మస్థలమైన రాజంపేట మండల పరిధిలోని ఊటుకూరులో అడుగుపెట్టి శివ,పార్వతులతో పాటు కన్నప్పను దర్శించుకోవడం తన పూర్వజన్మ సుకృతమని సినీ హీరో మంచు విష్ణు పేర్కొన్నారు. భక్త కన్నప్ప పాత్రలో మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్న సందర్భంగా శనివారం కన్నప్ప జన్మస్థలమైన రాజంపేట మండలం ఊటుకూరు గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ మీనాక్షి సమేత నాగలింగేశ్వర స్వామి ఆలయాన్ని మంచు విష్ణు సందర్శించారు. ఊటుకూరు గ్రామస్తులు బాణాసంచా పేలుస్తూ, మేళ,తాళాలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. నేడు అదే కన్నప్ప జన్మస్థలికి వచ్చి ఆయనను సందర్శించుకోవడం తనకు మాత్రమే దక్కిన భాగ్యమని అన్నారు. ఇంతటి విశిష్టమైన చరిత్ర కలిగిన కన్నప్ప ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని గ్రామ పెద్దలకు హామీ ఇచ్చారు. ఏప్రిల్ 25 వ భక్త కన్నప్ప సినిమా విడుదల కానున్నదని, మహా భక్తుడైన కన్నప్ప చరిత్రను నేటి తరానికి తెలియజేయాలన్న సత్సంకల్పంతో ఈ చిత్రం చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు ఈ చిత్రాన్ని చూసి ఆదరించాలని కోరారు. అనంతరం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు మంచు విష్ణును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. భక్త కన్నప్ప సినిమా ద్వారా యువత భక్తి మార్గం వైపు అడుగులు వేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు పట్టు పోగుల ఆదినారాయణ, టీడీపీ మండల ఉపాధ్యక్షులు ఆర్.సతీష్ రాజు, వెంకటయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో మిద్దె పైనుండి కిందపడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోని కసిరెడ్డి గారి పల్లె పంచాయతీ కొత్త రోడ్డునారాయణపురం వినాయక స్టోన్ క్రషర్‌లో పనిచేస్తున్న వారణాసి నివాసి ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాజేష్ యాదవ్ (40) మద్యం మత్తులో మిద్దె పైనుండి కిందపడి మృతి చెందినట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు.